నర్మెటలో 80శాతం సీసీ రోడ్లు పూర్తి

మాట్లాడుతున్న సర్పంచ్ కమలాకర్‌రెడ్డి

నర్మెట, జనవరి 22: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నర్మెటలో ఐ దేండ్ల లో 80 శాతం సీసీ రోడ్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2019-2024 సంవత్సరాలకు సంబంధించిన పాలకవర్గ చివరి గ్రామసభ సర్పంచ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్లు, మురుగు కాల్వలను నిర్మించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. డంపింగ్‌యార్డు, పల్లె ప్రకృతి వనాలు, రైతువేదిక, వైకుంఠధామం ఏర్పాటు చేశామన్నారు. సొంత నిధులతో బస్టాండ్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించినట్లు వివరించారు. రానున్న స్థానిక, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. ఉప సర్పంచ్ గోపగోని శ్రీనివాస్, వార్డు సభ్యులు ఆంజనేయులు, మహేందర్, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

ఎమ్మెల్యే కడియం తరపున ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్ అనిత

జఫర్‌గఢ్, జనవరి 22 : మండలంలోని తమ్మడపల్లి(ఐ)కి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గాలి జయరెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందగా తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంతాపం తెలియజేశారు. సోమవారం ఎమ్మెల్యే రూ. 10 వేలు పంపగా, సర్పంచ్ గాదెపాక అనితా సుధాకర్‌బాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఉప సర్పంచ్ తుమ్మ రవికుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి, కొత్త రవి, రెహమాన్, రవి, దేవయ్య, యాదవరెడ్డి, సత్యనారాయణ, రాజిరెడ్డి, ఎండీ అబ్దుల్లా తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KUDA PLOTS FOR SALE

★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

PLOT FOR SALE
★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255
NT-320381

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మండల అభివృద్ధికి కృషి

లింగాలఘన్‌పూర్, జనవరి 22 : మండల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని నెల్లుట్ల సర్పంచ్ స్వరూపారాణికి రాష్ట్రపతి నుంచి ఆహ్వానం రావడం అభినందనీయమన్నారు. పనిచేసే ప్రజాప్రతినిధులకు తప్పక గుర్తింపు ఉంటుందని, ఇదే స్ఫూర్తితో సర్పంచ్‌లో కృషిచేసి ఊరికి పేరు తీసుకురావాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం..

బచ్చన్నపేట, జనవరి 22 : మండలంలోని కట్కూర్ ఉన్నత పాఠశాలలో 2004-05లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. పోలోజు సుజాత, మమత తండ్రి సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందాడు. అతడి క్లాస్‌మేట్స్ విరాళంగా సేకరించిన రూ.22వేలను బాధిత కుటుంబానికి అందించారు. పూర్వ విద్యార్థులు వీఎస్సార్‌నగర్ సర్పంచ్ స్వామి, ముశిని రాజుగౌడ్, సాయిబాబా, నర్సిములు సతీష్‌కుమార్, గ్రామ పెద్దలు శ్రీశైలం బ్రహ్మం, కరుణాకర్, రవి పాల్గొన్నారు.

ప్రవీణ్‌కుమార్‌కు డాక్టరేట్

జనగామ, జనవరి 22 : యశ్వంతపూర్‌లోని క్రీస్తుజ్యోతి కళాశాల అధ్యాపకుడు బీవీ ప్రవీణ్‌కుమార్‌కు కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. 'సెంటిమెంట్ అనాలిసిస్, యూజింగ్ లింగ్వస్టిక్, సోషల్ అట్రిబ్యూట్స్ అండ్ డీప్ లర్నింగ్ ట్రాన్స్‌ఫార్మర్ టెక్నిక్' అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని ప్రొఫెసర్ సదానందం, కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ సమక్షంలో డాక్టరేట్ అందజేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ విజయపాల్‌రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం ప్రవీణ్‌కుమార్‌ను శాలువాతో అభినందించింది.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది: 30.01.2024 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు ఆయా శాఖలలో బహిరంగ వేలం వేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖ పేరు	ఖాతా నెంబరు	రుణగ్రహీత పేరు
మల్లంపల్లి	73197354349	బొమ్మరబోయిన ఈశ్వరమ్మ, ఇం.నెం. 2-31, దేవనగర్, మల్లంపల్లి, ములుగు
సిబిఓ రోడ్, కొత్త శివుని	73196301885	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
సిబిఓ రోడ్, కొత్త శివుని	73198079528	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
సిబిఓ రోడ్, కొత్త శివుని	73205049066	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
రంగసాయిపేట	73196767595	ఆదెపు సంధ్యారాణి, ఇం.నెం. 17-4-192, URSU, కరీమాబాద్, వరంగల్
రంగసాయిపేట	73197489821	ఆదెపు సంధ్యారాణి, ఇం.నెం. 17-4-192, URSU, కరీమాబాద్, వరంగల్
కాశీబుగ్గ	73198204358	వంగరి విజయ్, ఇం.నెం. 16-02-1948, కరీమాబాద్, సుభాష్ రోడ్, వరంగల్
గార్ల	73195039431	తిప్పర్తపు రుతు, ఇం.నెం. 1-15, కొత్త పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197162022	బానోత్ భారతి, ఇం.నెం. 17-127, పూసల తాండ, మర్రిగూడెం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197188857	మట్టిపల్లి నాగరాజు, ఇం.నెం. 4-40, పాత పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73210898230	మట్టిపల్లి నాగరాజు, ఇం.నెం. 4-40, పాత పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73196985864	పల్లా సత్యవతి, ఇం.నెం. 2-74, వెంకటేశ్వర బజార్, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197002759	ఎమ్మడి శంకర్, ఇం.నెం. 2-31, గోపాలపురం, గార్ల, మహబూబాబాద్
కుమార్‌పల్లి	73197532108	ఒగ్గుల రామచంద్రశేఖర్, ఇం.నెం. 4-6-235/1, బద్ర భవన్, కుమార్‌పల్లి, హన్మకొండ
కుమార్‌పల్లి	73197633821	షేహనాజ్ ఖాటూన్, ఇం.నెం. 11-24-225, పోచమైదాన్, వరంగల్
కుమార్‌పల్లి	73197884048	రామగిరి దేవేందర్, ఇం.నెం. 3-4-158, కొత్త రాయ్‌పురా, హన్మకొండ, వరంగల్
మర్రిపెడ	73203432020	బొమ్మకంటి రమణ, ఇం.నెం., వీసంపల్లి, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73208496283	చినల లలిత, ఇం.నెం., వీసంపల్లి, ఎల్లంపేట్, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73213294214	కుప్పాల జ్యోతి, ఇం.నెం. 1-153, విస్సంపల్లి, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73213696399	అకుల కలమ్మ, ఇం.నెం. C-12, కొత్తూరు రాంపురం, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73215065190	బొమ్మ నాగలక్ష్మి, ఇం.నెం., వీసంపల్లి, మర్రిపెడ, మహబూబాబాద్

షరతులు: 1) ఖాతాదారుల్లో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద రూ.10,000/-లు తేది: 30.01.2024 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 ని॥లలోపు పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటాదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు ఆయా శాఖాధిపతులను బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 22.12.2023 సం/- రీజనల్ మేనేజర్


చిల్పూరు: చిల్పూరులో వేంకటేశ్వరస్వామి ఆలయంలో

జఫర్‌గఢ్:తిమ్మంపేటలో పూజలు చేస్తున్న గ్రామస్తులు


బచ్చన్నపేట: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

జిల్లాలో మార్మోగిన రామనామ స్మరణ

- ఆలయాల్లో భజనలు
- అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠాపనను టీవీల్లో వీక్షించిన భక్తులు
- పలుచోట్ల అన్నదానాలు
- వల్మిడి ఆలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక పూజలు

అంతా రామమయం

పాలకుర్తి రూరల్ : వల్మిడి రామాలయంలో భక్తులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రఘునాథపల్లి: హనుమంతుడికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

పాలకుర్తి రూరల్, జనవరి 22: అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం, బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా సోమవారం అంతా రామమయమైంది. జిల్లా ప్రజలు ఉదయం పండుగ వాతావరణంలో ఇండ్ల ముందు అందమైన ముగ్గులు వేసి, సాయంత్రం దీపాలను వెలిగించారు. గ్రామాల్లో శోభాయాత్రలు నిర్వహించారు. ఆలయాలు రామనామ స్మరణతో మార్మోగాయి. పెద్ద సంఖ్య లో తరలివచ్చి భజనలు, కీర్తనలు ఆలపించారు. మధ్యాహ్నం 12.20 గంటలకు అయోధ్యలో రాముడి ప్రతిష్ఠాపన జరగ్గానే దక్షిణ అయోధ్యగా పేరొందిన వల్మిడి శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఒక్కసారిగా భక్తులతోపాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రామనామాన్ని జపిస్తూ భజనలు చేశారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ అయోధ్యకు ఉన్నంత చరిత్ర వల్మిడికి ఉందన్నారు. వల్మిడి ఆలయ అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్ భారీగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో మరో భద్రాద్రిగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదానాన్ని మాజీ మంత్రి చేతులమీదుగా ప్రారంభించారు. ఆలయ అర్చకుడు సుందరాచార్యులు, ఎంపీపీలు నల్లా నాగిరెడ్డి, జినుగు అనిమిరెడ్డి, తూర్పాటి ఆంజయ్య, ఈదూరు ఐలయ్య, జడ్పీటీసీ పున్కూరి శ్రీనివాసరావు, రంగు కుమార్, శ్రీరాం సుధీర్‌కుమార్, రాష్ట్ర నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, డాక్టర్ పీ సోమేశ్వర్‌రావు, వీ రాంచంద్రయ్యశర్మ, మునావత్ నర్సింహానాయక్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, తీగల దయాకర్, వసుమర్తి సీతారాములు, కోడూరు నర్సింహారెడ్డి, వీరమనేని యాకాంతారావు, కొల్లూరు సోమయ్య, వంగ అర్జున్, కత్తి సైదులు, తాళ్ల సోమనారాయణ, నీరటి సోమయ్య, వీరమల్ల జైహింద్, రాములు, పంగ సైదులు పాల్గొన్నారు.

బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

చిల్పూరు: మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామాలతో అర్చనలు, మహానివేదన, మంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. జై శ్రీరామ్ అని ఉన్న స్టిక్కర్లను భక్తులకు పంపిణీ చేశారు. ఈవో బీ లక్ష్మీప్రసన్న, ఆలయ శాశ్వత దాతలు, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, దేవస్థానం మాజీ డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మీ - మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, రాజశేఖర్, మల్లికార్జున్, లక్ష్మి పాల్గొన్నారు. పల్లగుట్టలోని శ్రీసీతారామస్వామి ఆలయంలో గ్రామస్తులు హోమం నిర్వహించగా, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు పాల్గొని పూజలు చేశారు. చిన్నపెండ్యాల, నష్కల్, మల్కాపూర్, రాజవరం, శ్రీపతిపల్లిలో ఆలయాల్లో పూజల తర్వాత ఉత్సవ విగ్రహాలతో గ్రామవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. సర్పంచ్‌లు మామిడాల లింగారెడ్డి, కర్నె కంటి స్వప్నా వెంకటేశ్, తిరుమలా కృష్ణమూర్తి, కేశిరెడ్డి ప్రత్యూషా మనోజ్‌రెడ్డి, ఎంపీటీసీలు తాళ్లపల్లి ఉమా సమ్మయ్య, పాశం శిరీషా సురేశ్, లలితాదేవీ శ్యామ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తి : కోలాటం ఆడుతున్న విద్యార్థులు

జనగామ పట్టణంలో..

జనగామ చౌరస్తా: జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ ఉమా మహేశ్వర దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య హాజరై పూజలు చేశారు. ఆయనకు పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. స్థానిక మూలబావి సీతారామచంద్రస్వామి ఆలయంతోపాటు వాసవీ కన్యకాపరమేశ్వరాలయంలో వైభవంగా బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. పురప్రముఖులు, వేద పండితులున్నారు.

ఆలయాల్లో భజనలు

జఫర్‌గఢ్: మండలంలోని ఆలయాల్లో సీతారాముల విగ్రహాలు, చిత్రపటాలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సీతారాములు, ఆంజనేయస్వామి ఆలయాలను శుద్ధిచేసి అలంకరించి, శ్రీరామ కీర్తనలతో భజనలు చేశారు. మహిళలు తమ ఇండ్లలో దీపాలను వెలిగించారు. మండలంలోని తిమ్మంపేట, సాగరం, జఫర్‌గఢ్ తదితర గ్రామాల్లో రాములోరి విగ్రహాలకు పూజారులు పూజలు చేశారు. ఆలయాల్లో మహాన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో..

ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

పాలకుర్తి: సుధా టెక్నో స్కూల్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సీతా సమేత రాముడి పరివారంతో వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు. సోమేశ్వర ఆలయం నుంచి ప్రధాన చౌరస్తా వరకు భజనలు, కీర్తనలతో ఆలపించారు. స్కూల్ డైరెక్టర్ రాపాక విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో కొలువుదీరిన సోమనాథ దేవాలయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు అర్చకులు పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామాలతో పూజలు చేశారు. మహానివేదన మంగళహారతి ఇచ్చారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు..

బచ్చన్నపేట: హనుమాన్ ఆలయాల్లో రామలక్ష్మణుడి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. బచ్చన్నపేట, ఆలీంపూర్ కట్కూర్, పడమటిశేవాపూర్, కేశిరెడ్డిపల్లి, ఇటికాలపల్లి, బండనాగారం తదితర గ్రామాల్లో సర్పంచ్‌లు మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, రజిత, సునీత, రమేశ్, దివ్య, జితేందర్‌రెడ్డి, కవిత ప్రత్యేక పూజలు చేశారు. బచ్చన్నపేట మార్కండేయస్వామి ఆలయంలో పూజారి గణపురం ఆనంద్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదానాలు చేపట్టారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు సోమిరెడ్డి, వీహెచ్‌పీ మండలాధ్యక్షుడు రాజయ్య, ఆర్ఎస్ఎస్ మండలాధ్యక్షుడు పురాణం రాంబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు అరుణ, వేణుగోపాల్, ఇమ్మడి జితేందర్‌రెడ్డి, కవి, కనకయ్యగౌడ్, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు. భక్తులు గ్రామాల్లో తమ ఇండ్లను శుభ్రం చేసుకొని పూజలు చేశారు. ఇండ్లపై ఆంజనేయస్వామి జెండాలు కట్టుకున్నారు. ఇంట్లో కొబ్బరికాయలు కొట్టి ఐదు దీపాలు వెలిగించారు.

జనగామ చౌరస్తా : ఉమా మహేశ్వరాలయంలో వేద పండితుల ఆశీర్వచనం స్వీకరిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

స్టేషన్ ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్: హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో భక్తులు, జైశ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ భక్తి పాటలతో గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించింది. ఆలయాల వద్ద, ఆలయాలు లేని చోట రాముడి చిత్రపటం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు నిర్వహించారు. పలు షాపుల వద్ద బాటసారులకు లడ్డూ పంపిణీ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, తాటికొండ, మీదికొండ, కొత్తపల్లి, రాఘవపూర్‌తోపాటు పలు గ్రామాల్లో రాములోరి చిత్రపటంతో శోభాయాత్ర, అన్నదానం చేపట్టి, భజన చేపట్టారు.

మహాదేవస్వామి ఆలయంలో..

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కూరెల్లి ఉపేందర్‌తోపాటు పలువురు పాల్గొని రామనామాన్ని స్మరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

శోభాయాత్రలు

నర్మెట/లింగాలగన్‌పూర్: శ్రీరాముల ఆలయాల్లో భక్తులు పూజలు, భజనలు చేశారు. నర్మెటలో శ్రీరాముడి విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లింగాలగన్‌పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తరిగొప్పుల, జనవరి 22: బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొంతగట్టునాగారం ఏడుపోచమ్మల దేవాలయం ఆవరణలో సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకొని పూజలు చేశారు. ఆలయం పక్కనున్న ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో మొట్టమొదటి సభ ఇక్కడ నుంచే తల్లుల ఆశీర్వాదం తీసుకొని ప్రారంభించామన్నారు. తల్లుల దీవెనలతో ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. రెండు వారాల్లో వరంగల్‌లో బహిరంగ సభ ఉంటుందని, అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తోందన్నారు. వారి బెదిరింపులకు ఎవ్వరూ భయపడొద్దని సూచించారు. తనకు వచ్చే జీతం పేదల కోసం ఖర్చు చేస్తానని చెప్పారు. ఎవరూ ఎన్ని ఆరోపణలు చేసినా జనగామలో ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఎంపీపీ జొన్నగోని హరితా సుదర్శన్ గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రమీలా సంజీవ, సర్పంచ్ భూక్యా కమల, దామెర ప్రభుదాస్, ఇరుమల్ల బాలమణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య, వంగ రామరాజు, రాజేశ్వర్, యాదయ్య, కుర్ర మల్లయ్య, సురేందర్‌రెడ్డి, పంగ కిరణ్, మల్యాల సుధీర్, టోని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, జనవరి 22 : ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్ కుమార్ లలిత్ కుమార్, ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సుహాసినితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి 44 దరఖాస్తులను స్వీకరించారు. కొడకండ్ల మండలం రామవరానికి చెందిన అజయ్‌కుమార్ కార్మికశాఖ ద్వారా డెత్ ఇన్సూరెన్స్ ఇప్పించాలని, స్టేషన్ ఘన్‌పూర్ మండలం కొత్తపల్లికి చెందిన రేణుక డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేయాలని, దేవరుప్పుల మండలం కడవెండికి చెందిన సోమయ్య తన భూ సమస్యను పరిష్కరించాలని, లింగాల ఘనపురం మండల కేంద్రానికి చెందిన మల్లారెడ్డి సదరం సర్టిఫికెట్‌తోపాటు పింఛన్ మంజూరు చేయించాలని వినతిపత్రాలు అందజేశారు. గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో విన్నవించారు. కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలపై బాధితులు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు. జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, డీఈవో కే రాము, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఇస్మాయిల్, సివిల్ సప్లై అధికారి రోజారాణి, డీఏవో వినోద్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ కేఆర్ లత, మత్స్యశాఖ అధికారి నాగులు, బీసీ సంక్షేమశాఖ అధికారి బీ రవీందర్, లేబర్ అధికారి ఆర్ కుమారస్వామి, డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను తరలించొద్దు

అదనపు కలెక్టర్‌కు విద్యార్థుల తల్లిదండ్రుల వినతి

అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

జనగామ చౌరస్తా, జనవరి 22: జనగామ మండలం పెంబర్తిలో కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల (నర్మెట)ను చేర్యాలకు తరలించొద్దని విద్యార్థుల తల్లిదండ్రులు, పలు ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. అదనపు కలెక్టర్ స్పందిస్తూ ఒక రోజు హాస్టల్‌ను స్వయంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ యాదాద్రి భువనగిరి రీజనల్ కోఆర్డినేటర్ ఎన్ రజినీ